# వరంగల్ మహా నగర పాలక సంస్థ-వరంగల్.

కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయము – 1

ఉపస్థితులు శ్రీ Y.SURENDER RAO, M.A,LLB

1. R.O.C.No. G2/6587/2016 తేది: 25-04-2016

2. అనుమతి నెం.(155) B.A.No.523/2015-2016

3. Eoffice File No. TP-PER0RES(CIR1)/102/2016-JR ASST1 TPS C1.

## వరంగల్ మహా నగర పాలక సంస్థ - కమీషనర్ గారి ప్రొసీడింగ్స్

శ్రీ/శ్రీమతి. 1. GONE RAJU S/o RAJAIAH
2. GONE RAM PRASAD S/o RAJAIAH
H.No.18-9-114, KAREEMABAD, MAIN ROAD, WARANGAL.

విషయము: - Ground & First Floor – R.C.C. – RES – BUILDING
కట్టడపు నిర్మాణము అనుమతి.

రిపరెన్సు: - శ్రీ/శ్రీమతి 1. GONE RAJU S/o RAJAIAH
2. GONE RAM PRASAD S/o RAJAIAH
ఆర్జీ తేది: 28-03-2016.

**ఆర్డరు:**

తెలంగాణా మహా నగర పాలక సంస్థ చట్టంలోని సెక్షన్ 428,433 క్రింద ఆమోదము కట్టు బడిఅనుమతి
శ్రీ/శ్రీమతి. 1. GONE RAJU S/o RAJAIAH
2. GONE RAM PRASAD S/o RAJAIAH.

ఈ దిగువ వివరించిన షరతులతో Ground & First Floor – R.C.C. – RES – BUILDING ప్లా నుప్రకారముగా కట్టు కొనుటకు/ పునర్నిర్మాణము చేయుటకు ఉత్తర్వు ఇవ్వడమైనది.

Received

1. కట్టడం ఇందు వెంట జతపరిచిన ప్లా నులో వివరించిన సెక్షనుల ప్రకారము సహజముగా గట్టి నేల నుండి సరైయిన పునాదితో కట్టవలెను.
2. మీటర్ల ఎత్తు కుమించని ప్రహరి గోడ తప్ప కట్టడంలోని ఏ భాగమైనాను వీధి అంచునకు 1.5 మీటర్లలోపు గాని లేక వీధి అంచునకు బిల్డింగ్ లైసెన్స్ కున్ను మధ్య జాగాలోగాని కట్టరాదు. గేటు తలుపులు వీధిలోనికి చొచ్చుకొని తిరిగి ఉండరాదు. ప్రతి బిల్డింగ్ నకు వీధి మధ్యభాగము నుండి 6.5 మీటర్ల తక్కువ గాని దూరం ఉండవలెను.
3. నివేహనము యొక్క మొత్తం విస్తీర్ణములో మూడవవంతు కంటే తక్కువ కానీ స్థలం ఖాళీగా ఆకాశమునకు అగుపడునట్లు వదిలి పెట్టవలెను. కట్టడము వెనుక పట్టు సదరు కట్టడమునకు చెందినజాగాలో ఒక వైపు నుండి దానికి ఎదురుగా యున్న రెండవ వైపునకు మూడు మీటర్ల వెడల్పు ఖాళీగా వుంచవలెను.

Scanned by CamScanner

4. నివాస యోగ్యమగు ప్రతి గది యొక్క లోపలి విస్తీర్ణము9 చదరపు మీటర్ల కు తక్కువ ఉండరాదు.
5. ఇంటిలోని మురికి నీరు మునిసిపల్ మురుగు కాలువలో పడునట్లు సరైన జలధారి కాలువ కట్టవలెను.
6. ఇంటి నివాసములో ఒక వైపు డిజైన్ ప్రకారం సెప్టిక్ ట్యాంక్ దొడ్డి కట్టవలెను.
7. ఈ ఉత్తర్వు అందిన 72 నెలలలోపున కట్టడం పూర్తి చేయవలెను. అట్లు పూర్తి కానీ యెడల ఒక నెల ముందుగా తిరిగి అనుమతి పొందవలెను. అంతవరకు పూర్తిగా ఆపు చేయవలెను.
8. అంగీకరించబడిన నివేశముల యొక్క కట్టడముల యొక్క ప్లా నుల ప్రకారం వివరముల ప్రకారం తప్ప మరియు చట్టములో బిల్డింగ్ రూల్స్ లో కోరబడిన విధులను ఉపవిధులను విరుద్ధముగా ఏ పని చేయరాదు.
9. అంగీకరించబడిన నివేశనపు కట్టడంల యొక్క ప్లా నుసెట్టు నేకదానిని కట్టడం యొక్క నివేశములలో అన్నివేళల యందుపని జరుగుతూ వున్నపుడు వుంచవలెను. కమీషనర్ గారు గాని లేక ఆయనచే అధికారము ఇవ్వబడిన ఏ ఇతర ఉద్యోగినైనను తనిఖీ చేయుటకు ఎల్లవేళలా అట్టి ప్లా నులభ్యముగా వుండునట్టు వుంచవలెను.
10. కట్టడం పూర్తి యగుట లేక కట్టడం ఆక్రమించుట వీటిలో ఏది ముందు జరుగునో అది జరిగిన(30)దినములలోపల కమీషనర్ గారికి తప్పక తెలియ పర్చవలెను.
11. మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ గారి నుండి సర్టిఫికెట్& పొందునంత వరకు కట్టడమును ఆక్రమించరాదు.
12. అంగీకరించబడిన ప్లా నులకు భిన్నముగా ఏవైన మార్పులు చేసిన యెడల ముందుగా అనుమతి పొందవలెను.
13. ఈ ఆర్డర్ పర్మిషన్ ఇవ్వబడే స్థలము యొక్క గాని బిల్డింగ్ యొక్క గాని యాజమాన్యపు హక్కు ఆధారంగా చెల్లనేరదు.
14. అర్బన్ ల్యాండ్ సీలింగ్ మరియు రెగ్యులేషన్ చట్టం 1976 నిబంధనలకు లోబడి ఈ అనుమతి ఇవ్వబడడం జరిగినది.
15. కలుష్య నివారణకై ఇంటి యజమాని తన ఇంటి ప్రాంగణం యందు లేక ఇంటి ముందు చెట్టు నాటవలయును. కనీసము ఒక చెట్టు ను తప్పక నాటవలెను.
16. భూగర్భ నీటి మట్టం పెరుగుట మరియు నీటి సమస్య పరిష్కారానికి ఇంటి కప్పుపై మరియు ఆవరణలో పడిన వర్షపు నీరు రీచార్జి చేయుటకు రీచార్జి గుంటలు తప్పనిసరిగా ఏర్పాటు చేయవలెను.
17. ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరిగా చేపట్టవలెను.
18. మాస్టరు ప్లా నురోడ్డు క్రింద పోవు స్థలము ........... చ.మీ ............. రోడ్డు వెడల్పు క్రింద.

కమీషనర్ తరుపున

Signature Valid

కమీషనర్ కార్యాలయము -I

వరంగల్

నగర పాలక సంస్థ, వరంగల్.

Digitally signed by K. [illegible]
Date: 2016.04.25 17:28:26 IST
Reason: Approved

Scanned by CamScanner